క్లుప్తంగా

జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: జిల్లాలోని ఎర్రగుంట్లలో శనివారం జరిగే ఏపీ రైతు సంఘం 18వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు టి. మనోహర్ రెడ్డి కోరారు. శుక్రవారం నగర శివార్లలోని రూకవారిపల్లిలో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు కొండయ్య, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: నగరంలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 22వ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. ఆమె మాట్లాడుతూ నగర పాలక అధికారులు ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్నారే తప్ప వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర జనరల్ సెక్రెటరీ లోకేశ్వరి, నగర మహిళా జనరల్ సెక్రెటరీ సులోచన, నగర మహిళా సెక్రెటరీ వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణ ముఖ్యం



దంతవైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వైవీయూ : దంత సంరక్షణ పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం వైవీయూలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కడప రవి డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. రవి డెంటల్ క్లినిక్ దంత వైద్య నిపుణులు డా. రవీంద్రారెడ్డి , దంతవైద్యులు డా. కె. పవన్‌సంతోష్ మాట్లాడుతూ దంత రక్షణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎస్. సునీత, డా. బి. గంగయ్య, ఆచార్య పుత్తా పద్మ, ఆచార్య కాత్యాయని పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

కడప కార్పొరేషన్: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న సమ్మె 11వ రోజుకు చేరుకుంది. శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద కార్మికులు శిరోముండనం చేయించుకొని నిరసన వ్యక్తం చేశారు. తెల్లవారుజామున వారు క్లాప్ ఆటోలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి యూనియన్ నాయకులు రవి, నాగరాజు, గోపాల్, ధరణి, సాయమ్మ, దస్తగిరమ్మ, సంతోషమ్మ, రమీజాలను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆటోలను పంపించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్. రవి మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె. తిరుపాల్, కేశవ, రాజన్న, నరసింహులు, కె.శ్రీరామ్, ప్రకాష్, శ్రీధర్, కిరణ్, బాలాజీ పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

కడప ఎడ్యుకేషన్: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారులు గోవిందరెడ్డి, షకీలబేగం అన్నారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు కడప రవీంద్రనగర్‌లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వీధులను, ప్రాథమిక పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేసి పరిశుభ్రతపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నరేంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కడప ఎడ్యుకేషన్: 18 సంవత్సరాలు నిండిన వారంతా తప్పకుండా ఓటును నమోదు చేసుకోవాలని మను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ ముఖీత్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోగ్రాం ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మొహమ్మద్ సికిందర్ హుస్సేన్ రూపొందించిన ఓటు నమోదు చేసుకోండిలా.. అనే అవగాహన పోస్టర్‌ను ప్రిన్సిపాల్ అబ్దుల్ ముఖీత్‌ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఓటు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజాపీర్, అబ్దుల్ ఖివ్వి, సుస్మిత్, కిరణ్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాకు ఇబ్బంది కలగకూడదు

– మేయర్ సురేష్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్: మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో కడప నగరంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ సురేష్ బాబు ఆదేశించారు. శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో డీఎస్పీ షరీఫ్, సీఐ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కరిముల్లా ఖాన్‌లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కడప నగరంలో చాలా వీధుల్లో చెత్త పేరుకుపోయిందని, ఇలాగే ఉంటే ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదముందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి పేరుకుపోయిన చెత్త ఎత్తించాలన్నారు. రానున్న సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎక్కడా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు చేస్తున్న వారికి ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులను ఉపయోగించుకొని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.
అనంతరం డీఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చెత్త వాహనాలను అడ్డుకోవడం, పనిచేస్తున్న వారిని ఆటంకపరచడం వంటివి చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
– ఈ సమావేశంలో 25వ డివిజన్ కార్పొరేటర్ కె. సూర్యనారాయణ రావు, శానిటరీ సూపర్‌వైజర్లు భరత్‌కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

వృద్ధుల సంతోషమే జగనన్న ఆకాంక్ష

– ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కమలాపురంలో పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ముఖాల్లో చిరునవ్వు, సంతోషం చూడాలన్నదే సీఎం జగనన్న ఆకాంక్ష అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. మండలంలో కొత్తగా మంజూరైన 151 పింఛన్లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రతి నెల రూ.3 వేలు పింఛన్ ఇవ్వడం జగనన్నకే సాధ్యమన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో రెండేళ్ల పాటు కరోనా కష్ట కాలం ఉన్నప్పటికి రూ.3.65 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఇంత పెద్ద మొత్తం ఏ సీఎం ఇవ్వలేదన్నారు. టీడీపీ నాయకులు డ్రామాలు ఆడుతూ వస్తున్నారని, వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. డ్వాక్రా, రైతు, బంగారు రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోనే మాయం చేశారని, అలాంటి వారిని నమ్మవద్దన్నారు. నాడు–నేడు ద్వారా విద్య, వైద్య, వ్యవసాయ రంగాలను ఎన్నడూలేని విధంగా సీఎం జగనన్న అభివృద్ధి చేశారన్నారు. జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.
– సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది మీ హక్కు అని, మీకు విజ్ఞత ఉందని, మీ ఇంటి వద్దకే రేషన్, పింఛన్, సర్టిఫికెట్లు అన్ని తెస్తున్న జగనన్నకే ఓటు వేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పుల్లారెడ్డి, ఎంపీపీ భారతి, వైఎస్సార్ సీపీ నాయకులు గంగాధర్‌రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, ఎం. శ్రీనివాసరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, దేవదానం, రామసుబ్బారెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



గ్రామోత్సవంలో భక్తులు

కడప కల్చరల్ : కడప నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో శుక్రవారం హిందువుల ఇళ్లలో అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. అయోధ్య నుంచి తెచ్చిన పవిత్ర అక్షింతలను మూడు రోజుల కిందట హౌసింగ్ బోర్డులోని శ్రీ కోదండ రామాలయానికి చేర్చారు. పూజలనంతరం వాటిని చిన్నచిన్న ప్యాకెట్లలో వేసి పంపిణీ చేపట్టారు. ఆలయ ధర్మకర్త డి.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భక్తబృందం శ్రీరాముడిని పల్లకీలో కొలువుదీర్చి వీధుల్లో ఊరేగించారు. హౌసింగ్‌బోర్డు , మారుతీ నగర్‌లోని కుటుంబాలకు ఈ అక్షింతలను అందజేశారు.

వినూత్న నిరసన

కడప కార్పొరేషన్: మున్సిపల్ కార్మికులను రెచ్చగొట్టే విధంగా అధికారులు వ్యవహరించడం సరికాదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దండాలు పెడుతూ గోవిందా....గోవిందా అంటూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు కేసీ బాదుల్లా, ఏఐటీయూసీ నగర కార్యదర్శి మద్దిలేటి, యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, తారక రామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి. గోవిందు, కె. జాన్, కె. ఈశ్వరయ్య, చంద్ర, వెంకటాద్రి, రాజశేఖర్, నరసింహులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'



పులివెందులలో పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో అతిథులు

కడప స్పోర్ట్స్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' మెగా క్రీడాటోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. టోర్నమెంట్‌లో భాగంగా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో సచివాలయస్థాయిలో పోటీలు కొనసాగుతున్నాయి. కొన్ని మండలాల్లో సచివాలయస్థాయి పోటీలు తుదిదశకు చేరుకున్నాయి. ఇందులో విజేతలుగా నిలిచి మండలస్థాయి పోటీలకు వెళ్లే జట్లకు నిర్వాహకులు క్రీడాదుస్తులు, క్రీడాకిట్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ పి. వరప్రసాద్ విచ్చేసి క్రీడాకారులకు క్రీడాదుస్తులు, క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. పలు మండలాల్లో నిర్వహించిన పోటీలను ఎంపీడీఓలు, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు.

డీసీసీ బ్యాంక్ భవన నిర్మాణానికి భూమిపూజ

పోరుమామిళ్ల : కమర్శియల్ బ్యాంకులకు పోటీగా డీసీసీ బ్యాంక్ అన్ని సదుపాయాలతో పనిచేస్తుందని ఆప్కాబ్ రాష్ట్ర చైర్మన్ ఎం.ఝాన్సీరాణి తెలిపారు. పోరుమామిళ్ల మండల కాంప్లెక్స్ ఆవరణలో డీసీసీ బ్యాంక్, సింగల్‌విండో, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర చైర్మన్ ఝాన్సీ భూమిపూజ చేశారు. అనంతరం వైస్ ఎంపీపీ సీఎం బాషా అధ్యక్షతన జరిగిన సభలో ఆప్కాబ్ రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ రూ.74 లక్షల నాబార్డు నిధులతో ఇక్కడ డీసీసీ బ్రాంచి భవనం, సొసైటీ భవనానికి నిర్మాణం జరుగుతుందన్నారు. దశాబ్దాలుగా అద్దెభవనాల్లో ఉంటున్న బ్యాంకు, సింగల్‌విండోలకు త్వరలో స్వంత భవనం నిర్మాణమవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ స్టేట్ సలహాదారు నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికే మేళా



మేళాలో వస్త్రాలను పరిశీలిస్తున్న ఏపీజీబీ చైర్మన్ రాకేష్ కశ్యప్

కడప కల్చరల్ : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోగల మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువుల విక్రయాలకు అవకాశం కల్పిస్తూ వారిని ఆర్థికంగా ప్రోత్సహించేందుకే నాబార్డు ఆధ్వర్యంలో ఈ గ్రామీణ ఉత్పత్తుల మేళాను నిర్వహిస్తున్నామని నాబార్డు జీఎం ప్రసాద్ అన్నారు. కడప నగరానికి చెందిన దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఓబుళదాస్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ వరకు నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రంలో నిర్వహించనున్న ఈ గ్రామీణ మేళాను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీజీబీ చైర్మన్ రాకేష్ కశ్యప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తమ బ్యాంకు వారికి అతి తక్కువ వడ్డీతో రుణాలను అందజేస్తోందన్నారు. ఈ సందర్భంగా వారు మేళాలో ఏర్పాటు చేసిన పలు రకాల ఉత్పత్తుల స్టాల్స్‌ను తిలకించారు. ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ డీసీసీ బ్యాంకు గ్రామీణ ఉత్పత్తిదారులకు, స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తోందని, ఆర్థికంగా రూ. 2 లక్షల వరకు సాయం అందిస్తామన్నారు. 15 సంవత్సరాలలోపు చిన్నారులకు పొదుపు చేయడం నేర్పడంలో భాగంగా ఖాతాలను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం విజయ్‌విహారి, చిత్తూరు డీడీఎం సంపత్‌కుమార్, డీసీసీ బ్యాంకు సీఈఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధర కంటే అధికంగా చెల్లిస్తాం



మాట్లాడుతున్న ఆర్‌డీఓ మధుసూధన్

కమలాపురం : రోడ్డు నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ప్రభుత్వ ధర కంటే అధిక ధర చెల్లిస్తామని కడప ఆర్‌డీఓ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూ బాధితులతో ఆర్‌డీఓ సమావేశం నిర్వహించారు. 13 ఏళ్ల క్రితం కమలాపురం–అయ్యవారిపల్లె, వయా పెద్దచెప్పలి రహదారి నిర్మించారు. ఆ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆర్‌డీఓ మాట్లాడారు. సెంటు ధర రూ.4500గా నిర్ణయించామని, ఇది ప్రభుత్వ ధర కంటే ఎక్కువేనన్నారు. ఏళ్లు గడిచాయని, కనీసం రూ.10వేలైనా ఇవ్వాలని బాధిత రైతులు ఆర్‌డీఓ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌తో మాట్లాడి రూ.5వేలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో బాధిత రైతులు ఇచ్చేదేదో త్వరగా ఇవ్వాలని, న్యాయమైన ధర ఇచ్చి ఆదుకోవాలన్నారు. తహసీల్దార్ సరస్వతి, రైతులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి



మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కమలాపురం : స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందితో వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కోట్లు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించి అన్ని వసతులు కల్పించారన్నారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావడంలేదని, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. మరో సారి ఇలా జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఇంటి చెంతకే వైద్యం అందించడంతో పాటు ఆరోగ్య శ్రీ లిమిట్‌ను రూ. 25 లక్షలకు పెంచిన ఈ తరుణంలో మీరు రోగుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇక నుంచి రోగులకు నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు సునీల్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కడప కోటిరెడ్డి సర్కిల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఈడిగ గౌడ సంఘం సభ్యులు



కడప ఎడ్యుకేషన్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఏపీఆర్ఎస్ఏ రూపొందించిన క్యాలెండర్ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకారిగా ఉందని ఆర్డీఓ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్డీఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ సంస్థ జిల్లా అధ్యక్షులు జీవన్ చంద్రశేఖర్, కోశాధికారి రొనాల్డ్, కడప డివిజన్ అధ్యక్షులు ప్రసాద్‌రావు, కార్యదర్శి రఘునాథ్, ఆర్డీఓ కార్యాలయ ఏఓ వెంకటస్వామి పాల్గొన్నారు.

ఈడిగ గౌడ సంఘం ఆధ్వర్యంలో..

ఈడిగ గౌడ సంఘం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తయారు చేసిన క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. శుక్రవారం కడప నగరంలోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఈడిగ గౌడ సంఘం ప్రతినిధుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గౌడ్‌సంఘం యువజన విభాగం అధ్యక్షులు జగదీష్ గౌడ్‌లు సంఘం కార్యకలాపాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రాధిక గౌడ్, కడప డైరెక్టర్ రామచంద్ర, సురేష్ గంగాధర్ గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ వేముల ఓబులేష్ గౌడ్, కోశాధికారి మునిరత్నం గౌడ్, కడప జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు లింగమూర్తి పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్: మానవత్వం ముఖ్యమని షసోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నగర అధ్యక్షులు లయన్ పటాన్ ఖాదర్‌భాష పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరం మట్టిపెద్దపులి వద్ద జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మత సామరస్యానికి ప్రతీకగా హిందు, ముస్లిం, క్రిష్టియన్‌లకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

పవిత్ర మక్కాలో ప్రార్థనలు



కడప కల్చరల్ : ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జన్మధన్యం చేసుకునేందుకు దర్శించే మక్కా పవిత్ర ప్రదేశంలో డిప్యూటీ సీఎం అంజద్ బాష ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మక్కాకు చేరుకున్న ఆయన సహచరులు, గురువుల సహకారంతో పవిత్ర కాబాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని, దేశంలో ప్రశాంతత నెలకొనాలని, ముఖ్యంగా రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెంది ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

అప్పన్న సన్నిధిలో అసిస్టెంట్ కలెక్టర్



సింహాచలం (విశాఖపట్నం) : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం కడప అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. వారి పేరిట అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అందజేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన మౌర్యా భరద్వాజ్ ఐఏఎస్ శిక్షణ అనంతరం కడపలో తొలి పోస్టింగ్ పొందారు. ఆయనకు గురువారం వివాహమైంది.

రాష్ట్ర సభలను విజయవంతం చేయాలి

కడప ఎడ్యుకేషన్: ఈనెల 7, 8 తేదీలలో కడప నగరం వేదికగా నిర్వహించనున్న ఆర్ఎస్‌యూ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కడప పట్టణంలోని ఆర్ఎస్‌యూ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, నగర అధ్యక్షుడు హరి, కార్యదర్శి సుమంత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి

కడప ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీని నిర్వహించాలని విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డీఎస్సీ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నగిరి రాజేంద్రప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, సునీల్‌కుమార్, పీఎస్‌యూ రాష్ట్ర నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలతో ఒప్పందం



ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు

కడప కల్చరల్ : రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీతో కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల పర్యాటకశాఖ విస్తృత కార్యకలాపాల నిర్వహణ కోసం ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, టూరిజం విభాగం అధిపతి ఎస్. శివపార్వతి, గయాజ్‌ల ఆధ్వర్యంలో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజుతో ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకించి రాయలసీమ వ్యాప్తంగా నిర్వహించాల్సిన కార్యకలాపాల గురించి చర్చించారు. సహజ, నిర్మిత, కళా వారసత్వ సంపదలపై అవగాహన, రక్షణ కోసం కార్యక్రమాలను చేపట్టనున్నారు.

అరటి పరిశోధన కేంద్రం సందర్శన

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగం విద్యార్థులు శుక్రవారం పులివెందులలోని అరటి పరిశోధనా కేంద్రం, ఏపీకార్ల్ జీనోమిక్స్, ప్లాంటిజెన్ అగ్రిసొల్యూషన్‌లను సందర్శించారు. వృక్షశాస్త్రశాఖ ప్రొఫెసర్ డా. పి. చంద్ర ఓబులరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పరిశోధన కేంద్రాలను సందర్శించి అక్కడి విషయాలు తెలుసుకున్నారు. క్షేత్రపర్యటనలో అక్కడి శాస్త్రవేత్తలు విలువైన పరిశోధన అంశాలను విద్యార్థులకు వివరించారు.

ఆర్థిక సాయం

కడప కల్చరల్ : పులివెందుల విద్యార్థి కార్తీక్ విజయవాడ ఎస్ఆర్ఎం కళాశాలలో బీటెక్ రెండవ సెమిస్టర్ చదువుతున్నాడు. ఫీజు కట్టేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బాసట సభ్యుడు డీఏ కార్తీక్ రెడ్డి తన మిత్రులు శుక్రవారం ఆ విద్యార్థికి రూ. 15 వేలు చెక్కును నగరంలోని గిరిజన బాలికల హైస్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ద్వారా అందజేశారు. బాసట సంస్థ వ్యవస్థాపకులు మేరువ బాలాజీరావు పాల్గొన్నారు.

వైద్య సేవలు

వల్లూరు : మండలంలోని పైడికాలువ గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పైడికాలువ గ్రామంలోని ఆర్‌సీఎం ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 285 మందికి వైద్య సేవలను అందించారు. వైద్య నిపుణులు ఫణీంద్ర, ఆమానుల్లా, రబ్బానీ బేగంల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. 17 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలోఎంపీడీవో జయశ్రీ., తహసీల్దార్ శంకర్‌రావు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

వరిలో ఎరువుల యాజమాన్యం పాటించాలి



వరిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కడప అగ్రికల్చర్: వరిపంటలో ఎరువుల యాజమాన్యాన్ని పాటించి అధిక దిగుబడులను సాధించవచ్చని జిల్లా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సునీల్, డాక్టర్ జాన్సన్ పేర్కొన్నారు. శుక్రవారం కడప మండలం పాత కడప గ్రామంలో సాగు చేసిన వరి పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాకు 40 కిలోల యూరియా, 20 కేజీల పోటాస్‌ను వరి నాటిన 20–25 రోజుల మధ్యలో వేసుకోవాలన్నారు. అదే విధంగా 19.19.19లను 10 గ్రాములను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. నీటి యాజమాన్యంలో భాగంగా వరి పొలాన్ని తరచూ ఆరబెట్టాలని, మళ్లీ నీటిని పారగట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్‌రెడ్డి, ఏఈఓలు పావని, మోహరాజ్, రైతులు పాల్గొన్నారు.